క్లుప్తంగా

పౌష్టికాహారంతో ఆరోగ్యం

రేగిడి: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం కలుగుతుందని రాజాం సీడీపీఓ సిమ్మాలమ్మ అన్నారు. మండలంలోని మజ్జిరాముడుపేట, అప్పాపురం, ఉంగరాడమెట్ట తదితర అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పౌష్టికాహారాన్ని చక్కగా అందజేయాలన్నారు.

వైద్యుని ఔదార్యం

రేగిడి: పట్టణానికి చెందిన అమృత ఆస్పత్రి చైర్మన్ గార రవిప్రసాద్ మండలంలోని వావిలవలస గ్రామానికి సామాజిక కార్యకర్త పాలూరి సిద్దార్థ రాహుల్ సౌరబ్ నిత్యాన్నదాన సత్రంలో ఉంటున్న అనాథలు ఉచిత వైద్య పరీక్షలు మంగళవారం నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. రాజాం తృప్తి రిసార్ట్స్ చైర్మన్ మురళీకృష్ణంరాజు వృద్ధులకు ఒక రోజు భోజనాన్ని ఏర్పాటు చేశారు. రాజాంకు చెందిన పెద్దపాటి సూర్యారావు వర్ధంతి సందర్భంగా ఆయన భార్య పుణ్యవతి అనాథలకు తువ్వాళ్లు, పండ్లు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

పేదలకు చేయూత


చీరలు, దుప్పట్లు పంపిణీ

బొబ్బిలి రూరల్: మండలంలోని పారాది గ్రామంలో మిలటరీ ఉద్యోగి అరసాడ కామేశ్వరరావు, సారిక సతీష్ పేదలకు దుప్పట్లు, చీరలు, లుంగీలు పంపిణీ చేశారు. ఏటా సంక్రాంతి ముందు పేదలకు దుస్తులు పంపిణీ చేస్తామని, అందులో భాగంగా ఈ ఏడాది పంపిణీ చేశామని కామేశ్వరరావు, సతీష్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ అల్లాడ ప్రసాద్, సారిక పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక


బాడంగి: జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో బ్లాక్ లెవల్ పోటీలు మంగళవారం జరిగాయి. స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.త్రినాధరావు ఈ పోటీలను ప్రారంభించగా కబడ్డీ, వాలీబాల్, వంద మీటర్ల పరుగు పందెం వంటి ఆటల పోటీలు నిర్వహించారు. యువ కేంద్రం జిల్లా యువజన అధికారి జి.విక్రమాదిత్య ఆదేశాల మేరకు పోటీలు జరిగాయి. 62 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఏఎస్‌ఐ కొండలరావుతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు పెద్దింటి రామారావు, ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనువాసరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌వైకే సిబ్బంది నాయుడు, సాయికిరణ్, సింహాచలం, పీడీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పని చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ తిరుమలరావు

తెర్లాం: సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులంతా(మహిళా పోలీసులు) విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన బొబ్బిలి రూరల్ సీఐ మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలను, వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న దిశ, పోక్సో చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయనతో పాటు తెర్లాం ఎస్‌ఐ ఆర్.రమేష్ తదితరులు ఉన్నారు.

మంచు కురిసే వేళలో...



శీతాకాలం ప్రభావం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. సాయంత్రమైతే ప్రారంభమవుతున్న మంచు ఉదయం తొమ్మిది గంటల వరకు పడుతూనే ఉంటోంది. మంచు దుప్పటి వీడడం లేదు. సూర్య భగవానుడు ఓ వైపు ఉదయిస్తున్నా.. మంచు మరోవైపు కురుస్తూనే ఉంటోంది. సూర్యుడి లేలేత కిరణాలు మంచు తెరలను చీల్చుకుంటూ భూమిని తాకుతున్న దృశ్యాలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. రేగిడి మండలంలోని వన్నలిలో ఈ దృశ్యమే మంగళవారం సాక్షికి ఇలా చిక్కింది.

- రేగిడి

పండగలా.. పింఛన్ల పంపిణీ

వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీని వాడవాడలా పండగలా జరుపుతున్నారు. రూ.2500ల నుంచి 2750లకు పెంచుతూ పింఛన్ అందజేస్తుండడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండా ఉన్నాయి. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటూ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ మాబోటి పేదలకు అండగా నిలుస్తున్నారని లబ్ధిదారులు కొనియాడుతున్నారు. మంగళవారం మూడో రోజు కూడా పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ల ఆధ్వర్యంలో వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


రేగిడి : బూరాడ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ తదితరులు


బొబ్బిలి రూరల్: పక్కిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణు గోపాలనాయుడు


బాడంగి: రేజేరులో వైస్ ఎంపీపీ రమేష్ సమక్షంలో పెరిగిన పింఛన్లు పంపిణీ


బొబ్బిలి రూరల్: కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న శ్రీదేవికి పింఛను పంపిణీ చేస్తున్న దిబ్బగుడ్డివలస వలంటీరు కృష్ణ


రాజాం : గాయత్రి కాలనీలో లబ్ధిదారులకు పింఛన్ అందజేత


వంగర : శివ్వాంలో పింఛన్ల పంపిణీ


రాజాం సిటీ: మారుతీనగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీరు తదితరులు


తెర్లాం: శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో గుండె శస్త్ర చికిత్స చేసుకున్న పెన్షనర్ సత్యనారాయణతో బయోమెట్రిక్ వేలిముద్ర వేయిస్తున్న వలంటీర్ సంతోష్‌కుమార్


తెర్లాం: వృద్ధురాలికి పెన్షన్ డబ్బులు అందజేస్తున్న ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి


బొబ్బిలి రూరల్: చింతాడలో పింఛన్‌పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సంకిలి శాంతికుమారి

పింఛన్ల పంపిణీలో రామభద్రపురం ఫస్ట్

రామభద్రపురం: సామాజిక పింఛన్ల పంపిణీలో రామభద్రపురం మండలం నియోజకవర్గంలో ప్రథమంగా నిలిచింది. మండలంలో 7803 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు 7409 మందికి పింఛన్లు పంపిణీ చేసి 94.95 శాతంతో ప్రథమ స్థానంలో ఉంది. బాడంగి మండలంలో 8585 మందికిగాను 8056 మందికి పంపిణీ చేసి 93.84 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచింది. బొబ్బిలి అర్బన్ 6198 మందికిగాను 5804 మందికి పంపిణీ చేసి 93.64 శాతం, తెర్లాం మండలంలో 9926 మంది లబ్ధిదారులు ఉండగా 9181 మందికి పంపిణీ జరిగి 92.49 శాతం, బొబ్బిలి మండలంలో 11,281 మంది లబ్ధిదారులకుగాను 10,286 మందికి పంపిణీ చేసి 91.18 శాతం ఆఖరి స్థానంలో ఉంది. సామాజిక పింఛన్ల పంపిణీలో రామభద్రపురం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపినందుకు కన్వీనర్లకు, వలంటీర్లకు ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, ఎంపీడీఓ రమామణిలు అభినందనలు తెలిపారు.


రామభద్రపురంలోని చింతల వీధిలో కన్వీనర్ నాగిరెడ్డి కామేశ్వరరావు సమక్షంలో పింఛన్లు అందజేస్తున్న వలంటీర్ చింతల మౌనిక

సరిహద్దుల గుర్తింపులో తేడాలొద్దు


వెంకటాపురంలో సరిహద్దుల గుర్తింపును పరిశీలిస్తున్న డీటీ సత్యనారాయణ

తెర్లాం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకంలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న భూముల సర్వేలోని సరిహద్దుల గుర్తింపులో ఎటువంటి తేడాలు లేకుండా చూడాలని మండల డిప్యూటీ తహసీల్దార్ గొంగాడ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వి.చిన్నయ్యపేట పంచాయతీ వెంకటాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రౌండ్ ట్రూథింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో భూముల రీసర్వేలో భాగంగా చేపడుతున్న సరిహద్దుల గుర్తింపులో సంబంధిత భూముల రైతులను దగ్గర ఉంచి సరిహద్దులను గుర్తించాలన్నారు. గ్రామాల్లో భూముల సరిహద్దులు గుర్తించే సమయంలో రైతులు తప్పనిసరిగా హాజరై వారి భూములకు నాలుగు వైపులా సరిహద్దులను సచివాలయ సర్వేయర్లకు తెలియజేయాలని కోరారు. ఆయనతో పాటు వీఆర్‌ఓ గణపతి, సచివాలయ సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

కార్యదర్శి, వలంటీర్లపై ఫిర్యాదు

రామభద్రపురం: ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరి చేర్చడంలో వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్ల పాత్ర కీలకమైనదని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛన్లను ఇటీవల కొత్తగా నియమితులైన సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో వలంటీర్లు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. పాతరేగలో సచివాలయ కన్వీనర్లకు తెలియకుండానే అక్కడ వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు. దీనిపై గ్రామానికి చెందిన ఎంపీటీసీ పెద్దింటి రామినాయుడు తదితరులు ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, ఎంపీడీఓ రమామణిలకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీఓ రమామణి మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్ల సమక్షంలో పింఛన్లు పంపిణీ చేయాలని నేరుగా ఫోన్లో చెప్పామని వివరించారు. దీనిపై కార్యదర్శిని వివరణ అడుగుతామని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ తప్పనిసరిగా సచివాలయ కన్వీనర్ల సమక్షంలోనే వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయాలన్నారు.


ఎంపీపీ లక్ష్మణరావు, ఎంపీడీఓ రమామణిలకు ఫిర్యాదు చేస్తున్న ఎంపీటీసీ తదితరులు

ముగడలో పొలంబడి

బాడంగి: మండలంలోని ముగడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా రబీ వరి పంటలో మా మంచి పొలంబడి కార్యక్రమాన్ని ఏఓ కె.శిరీష ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు నాలుగు గ్రూపులుగా విడిపోయి వరి పంటను పరిశీలించారు. పంటలో ఉన్న చీడపీడలను, వాతావరణం, నీటి తడులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ పుష్పలత, ఎంటీ శ్రీనివాస్, యూనిట్ ఇన్‌చార్జిలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న పోలీసులు

రాజాం సిటీ: సంక్రాంతి పండగ వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సీఐ కె.రవికుమార్ అన్నారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆటో ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు షాపింగ్‌లకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులతో పాటు మొబైల్స్ భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే సంక్రాంతి సెలవులకు దూర ప్రయాణాలు చేసేవారు ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకుని రక్షణ పొందాలని అన్నారు. బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ఇళ్లల్లో ఉంచి క్యాంపులు వెళ్లొద్దని తెలిపారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

గ్రామ సభల్లోనే అభివృద్ధి ప్రణాళికలు

సంతకవిటి : గ్రామ సభల ద్వారా పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి అన్నారు. మండలంలోని మండాకురిటి గ్రామంలో గ్రామ సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడడంతో పాటు పంచాయతీలో అభివృద్ధి పనులపై ప్రణాళికలకు గ్రామస్తులు సమక్షంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావుతో పాటు ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళాసీలు, మిల్లర్ల చర్చలు సఫలం

- రాజీ కుదిర్చిన ఆర్డీఓ
- పనులు ప్రారంభించిన కళాసీలు

బొబ్బిలి రూరల్: కూలీ రేట్లు పెంపు విషయమై కళాసీలు, మిల్లర్ల మధ్య నెలకొన్న సందిగ్ధత ఆర్డీఓ పి.శేషశైలజ జోక్యంతో మంగళవారం వీడింది. కూలీ రేట్లు పెంచాలని కోరుతూ మూడు రోజులుగా కళాసీలు ఆందోళన చేస్తుండగా, మిల్లర్లు కొంతమేర అంగీకరించినా పూర్తి స్థాయిలో వివాదం పరిష్కారం కాకపోవడంతో ఆర్డీఓ కళాసీలు, మిల్లర్లను పిలిచి, తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత మిల్లర్లు కూలీ రేట్లు 26శాతం పెంచుతామని, మార్చి నుండి అగ్రిమెంట్ అమలు చేయాలని, తిరిగి మూడేళ్ల తరువాత అగ్రిమెంట్ చేపడతామన్నారు. కళాసీలు 26శాతం పెంచాలని, పెంపుదల తక్షణమే అమలులోకి రావాలని, తిరిగి కొత్త అగ్రిమెంట్ రెండేళ్ల తరువాత చేపట్టాలని కోరారు. కళాసీల న్యాయమైన డిమాండ్లు అంగీకరించాలని ఆర్డీఓ పి.శేషశైలజ ఇరుపక్షాలను ఒప్పించి, రాజీ కుదిర్చారు. మిల్లర్లు అంగీకరించడంతో సమస్య పరిష్కారమైనట్లు ఇరువర్గాలు ప్రకటించాయి. కళాసీలు వెంటనే విధులలో చేరుతామని ప్రకటించారు. కళాసీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భోగాది అప్పలస్వామి, డి.వర్మ, మిల్లర్లు కె.సాయి, ఆంజనేయులు, తహసీల్దార్ ఎస్.రాజారావు, సీఎస్ డీటీ ఆర్.సాయికృష్ణ, న్యాయ సలహాదారు మజ్జి జగన్నాథరావు పాల్గొన్నారు.


చర్చలలో సూచనలిస్తున్న ఆర్డీఓ పి.శేషశైలజ

పేదల సంక్షేమమే లక్ష్యం

- జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు

సంతకవిటి : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ అజెండా అని జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు అన్నారు. కాకరాపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ ఫించన్ కానుక నగదును లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆరు నెలలకు ఒక పర్యాయం సంక్షేమ పథకాలన్నీ అర్హులుకు అందజేస్తున్నామని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదును పెంచి లబ్ధిదారులకు నెలకు రూ.2750 లు ఇస్తున్నారని అన్నారు. ఆడిన మాట తప్పని నేత జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు.

ఉచిత బియ్యం పంపిణీ

ఇదిలా ఉండగా పేదలకు పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా వచ్చిన ఉచిత బియ్యాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ రేషన్ లబ్ధిదారులకు అందించారు. ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాకరాపల్లి సర్పంచ్ వావిలపల్లి ధనలక్ష్మి, ఎంపీడీఓ ఎస్.రఘునాధాచారి, ఎంపీటీసీ వావిలపల్లి వెంకటేశ్వర్లు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.


కాకరాపల్లిలో కొత్త ఫించన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు

జోరుగా ధాన్యం కొనుగోళ్లు

రేగిడి: మండలంలోని 25 రైతు భరోసా కేంద్రాల ద్వారా అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సంకిలి, చాటాయవలస తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను మంగళవారం అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులకు అందించడమే లక్ష్యంగా వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ, తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తితో పాటు అగ్రికల్చర్ అసిస్టెంట్లు కృషి చేస్తున్నారు.


చాటాయవలసలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పూలే సేవలు ఆదర్శం

సంఘ సంస్కర్త, విద్యావేత్త సావిత్రీబాయి పూలే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు. మహిళల్లో విద్యా వికాసం, చైతన్యం నింపిన మాతృమూర్తి పూలే అని పేర్కొన్నారు. సమాజానికి ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


రేగిడి : దేవుదల కస్తూర్బా పాఠశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులు


బొబ్బిలి: సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద నివాళులు


సంతకవిటి : మామిడిపల్లిలో ఉపాధ్యాయినిలకు సత్కారం


రాజాం : పెనుబాక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి


బొబ్బిలి రూరల్: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కృపావలసలో గిరిజనులకు దుప్పట్ల పంపిణీ


తెర్లాం: లోచర్ల హైస్కూల్‌లో ఉపాధ్యాయినిలకు సన్మానం


బాడంగి: గురుకులంలో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు


రామభద్రపురం: ముచ్చర్లవలస పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ తదితరులు


రాజాం సిటీ: ఉపాధ్యాయినిలకు సన్మానం

పంచాయతీల అభివృద్ధికి కృషి

బొబ్బిలి రూరల్: పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఎంపీడీఓ అల్లు భాస్కరరావు సూచించారు. మండలంలో కలువరాయి, అలజంగి, దిబ్బగుడ్డివలస గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. కలువరాయిలో ఎంపీడీఓ అల్లు భాస్కరరావు మాట్లాడుతూ పంచాయతీలో ప్రజాప్రతినిధులంతా ప్రాధాన్యతా క్రమంలో పనులకు తీర్మానాలు చేసుకుని, పనులు పూర్తి చేసి,అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. సర్పంచ్ బొత్స నటరాజ్ పాల్గొన్నారు. అలజంగిలో సర్పంచ్ రేజేటి భద్రమ్మ, దిబ్బగుడ్డివలసలో సర్పంచ్ చింతల రామారావులు పాల్గొని సూచనలు చేశారు. ఆయా గ్రామాల కార్యదర్శులు కె.సతీష్‌గోపాల్, నారాయణరావు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోలు: 03బిబిఎల్66ఏ: కలువరాయి గ్రామ సభలో సూచనలిస్తున్న ఎంపీడీఓ అల్లు భాస్కరరావు

కొత్త పింఛన్ల పంపిణీ రేపు

బాడంగి: మండలంలో జనవరి నెలకు కొత్తగా మంజూరైన 292 కొత్త పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు గురువారం పంపిణీ చేస్తారని ఎంపీడీఓ అక్కారావు మంగళవారం తెలిపారు. కొత్తగా పింఛన్ మంజూరైన వారు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండలంలోని డొంకినవలస రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శంబంగి గురువారం ప్రారంభిస్తారని పీఆర్ డీఈఈ అప్పారావు చెప్పారు.